
# లివిన్ కంపానియన్

పోలంరాజు శారద




''హాయ్ అత్తా, మీరేంటి ఇక్కడ... ఎప్పుడొచ్చారు?''

వెనుకకు తిరిగాను. రజని కనిపించింది.

''ఓ రజనీనా. మా వారి బంధువుల పెళ్లయితే వచ్చాను. ఎల్లుండి తిరిగి వెళ్లిపోవాలి. నా కూతురు ఏవేవో తెమ్మని హుకుం. అందుకనే షాపింగ్‌కొచ్చాను. అయినా నువ్వేంటీ ఈ ఊళ్లో...?''

''అత్తా, ఇంటికి రాకుండానే వెళ్లిపోదామనుకుంటున్నారా? అదేం కుదరదు. నా దగ్గర ఒక రోజైనా ఉండకుండా పోనివ్వను. పదండి మీ సామాను ఎక్కడున్నదో చెప్పండి పోయి తీసుకొని వద్దాము'' నా ప్రశ్నకు జవాబు కూడా చెప్పకుండా హడావుడిగా నా చేయి పట్టుకొని తన కారు వైపు దారి తీసింది. దగ్గర్లోనే నేను దిగిన హోటల్ ఉంది. అక్కడ బిల్లు సెటిల్ చేసి రజనితో వాళ్లింటికి వెళ్లాను. దారి పొడుగూతా నన్ను మాట్లాడనివ్వకుండా మా పిల్లల గురించి ప్రశ్నల మీద ప్రశ్నలు గుప్పించటం మొదలెట్టింది.

మధ్యలో తన మాటలు ఆపి నేను అడిగాను. ''ఇల్లు ఇల్లు అంటున్నావు. అర్జున్ హైదరాబాద్‌లో ఉంటున్నాడుగా నువ్వేంటి ఇక్కడ?'' మళ్లీ అదే ప్రశ్న వేశాను.

''అత్తా, అవన్నీ ఇంటికెళ్లి మాట్లాడుకుందాం''

తను చెప్పకముందే అన్ని విషయాలు నాకు వివరంగా తెలుసు. కానీ ఏమీ తెలియనట్టే ఉండిపోయాను. ఇద్దరం తను ఉండే ఇల్లు చేరాము.

ఇల్లు చాలా అందంగా ఉంది. హాల్లో పెద్ద ప్లాస్మాటీవీ, ఖరీదైన సోఫా సెట్, గ్లాస్ టాప్ డైనింగ్ టేబిల్, రెండు ఫర్నిష్డ్ బెడ్ రూాలు. పెద్ద ఫ్రిజ్. ఉండేది ఒక్కతైనా చాలా సామాను ఉంది.

రజని మా అక్కయ్య కోడలు. అర్జున్, రజని ఇద్దరూ బెంగుళూరులో ఉద్యోగాలు చేసేవారు. అర్జున్‌కి హైదరాబాద్‌లో మంచి జీతంతో వేరే ఉద్యోగం వచ్చింది. షిఫ్ట్ అయ్యాడు. కానీ రజని మటుకు తన కెరియర్ వదులుకోవటం ఇష్టం లేక బెంగుళూరులోనే ఉండిపోయింది.

వారం రోజుల క్రితం అక్కయ్య విజయవాడలో పెళ్లికెళ్లితే కలిసి ఈ విషయం చెప్పి బాధ పడింది.

''ఏమిటోనే రజని తన ఉద్యోగం మాననంటుంది. హైదరాబాద్‌లోనే చూసుకోవచ్చని ఎంత చెప్పినా వినటం లేదు. వారం వారం వచ్చిపోతూ ఉంటుంది. పాపం పిచ్చి పిల్ల ప్రతి శుక్రవారం రాత్రి బయలుదేరి శనివారం వస్తుంది.

వారానికి సరిపడా దోసెకు, ఇడ్లీకి పిండి రుబ్బిపెట్టి, కూరలు తెచ్చి తరిగి కవర్లలో సర్ది ఫ్రిజ్‌లో పెడుతుంది. నాలుగు రకాల పచ్చళ్లు చేసి పెడుతుంది. అన్ని చేసి పెట్టి మళ్లీ ఆదివారం రాత్రి కల్లా బయలుదేరిపోతుంది. ఎందుకమ్మా అంత శ్రమపడతావు అంటే వినదు. నన్ను, అర్జున్‌ని ప్రేమగా చూసుకోవాలని తపన. మళ్లీ తన ఉద్యోగం మానకూడదు. ఆ చేసేదేదో ఇక్కడే చూసుకోరాదా అంటే, అసలే రిసెషన్. వదులుకుంటే మళ్లీ దొరకటం అంత సులభం కాదు అంటుంది. వాడికి నెలకు ఎంతలేదన్నా లక్ష దాకా వస్తుంది. నీకు ఉద్యోగం ఎందుకు అంటే, నా కెరియర్ నాకు కావాలి అంటుంది. ఎన్నాళ్లో ఈ వారాంతపు కాపురం. దాని మనస్తత్వమేమిటో అర్థం కావట్లేదు'' అంటూ వాపోయింది.

ఆ సమయంలో దీప కూడా నా పక్కనే ఉంది. దానికి కూడా అర్జునంటే అభిమానం. తనే ఒక ప్లాన్ చెప్పింది.

''ఛీ అటువంటి మాటలేంటే, వద్దు'' అన్నాను.

కానీ తను ''నా సంగతి నేను చూసుకుంటాను. నీకెందుకు. నేను చెప్పినట్టు చెయ్యి'' అంటూ భరోసా ఇచ్చింది.

రజని చిన్నతనం నుండి మేము పక్కపక్క ఇళ్లల్లో ఉండేవాళ్లం. ఆ పరిచయంతోనే నేను పూనుకొని అర్జున్‌కు సంబంధం సజెస్ట్ చేసి పెళ్లి చేశాను.

ఎట్లా బెంగుళూరు వస్తున్నాను కదా ఈ విషయం కూడా కనుక్కోవచ్చు అని అనుకున్నాను. హాల్లో కూర్చుని కబుర్లలో పడ్డాము.

''ఏం రజని, నువ్వు అర్జున్‌తో వెళ్లలేదా?''

''లేదత్తా ఇక్కడ ఉద్యోగం వదులుకుంటే దొరకేది కష్టం. అందుకనే శని, ఆదివారాల్లో, పండగలకు వెళ్లి వస్తూ ఉన్నాను.''

''అంటే వీకెండ్ సంసారమన్నమాట''

''ఇంట్లో ఫర్నిచర్ అంతా కొత్తది కొన్నట్లున్నావు'' ఇల్లంతా పరిశీలించి చూస్తూ అడిగాను.

''అవునత్తా, అర్జున్ అత్తయ్యగారు వెళుతున్నప్పుడు వాళ్లతో పాటు నేనూ వెళ్లి ఇక్కడి ఫర్నిచర్ అన్నీ సర్దిపెట్టి వచ్చాను. పాపం అత్తయ్యగారు ఒక్కరే చేసుకోవటం కష్టం. అర్జున్‌కేమో టైమ్ ఉండదు. మళ్లీ నాకు కూడా కావాలి కదా అందుకనే అన్నీ కొనుక్కున్నాను.'' అమాయకంగా చెప్పింది.

''అడక్కూడదు కానీ నీ జీతమెంత?''

చెప్పింది. ''అయితే ఒంటరిదానివేగా బాగానే కూడపెట్టుతున్నావనుకుంటా.''

''ఇంకా నయం కాదు. ఆ ఫర్నిచర్ అంతా ఇన్‌స్టాల్‌మెంట్ మీద, క్రెడిట్ కార్డ్ మీద కొన్నాను. ఇక్కడ ఇంటి అద్దెలు కూడా ఎక్కువే. సంవత్సరం అద్దె అడ్వాన్స్‌గా ఇవ్వాలి. కారు కూడా కొన్నాను. నెలనెలా వీటన్నిటికీ ఇన్‌స్టాల్‌మెంట్, క్రెడిట్ కార్డ్ పేమెంట్. ఇంటి అద్దె, పెట్రోల్, ఇవికాక నేను హైదరాబాద్ వెళ్లి రావటానికి జీతం సరిపోతుంది. చెప్తే నమ్మవు కానీ ఒక్కొక్క నెల చివరకు వచ్చేటప్పటికి మహా ఇబ్బందిగా గడుస్తుంది. ఇంకా కూడబెట్టడం కూడానా''

''మరి ఇంత ఇబ్బంది పడుతూ ఇక్కడ ఒక్కతివే ఉండకపోతే ఏం. హాయిగా అక్కడే ఉండొచ్చుగా.''

''అదేంటత్తా, చదువుకున్న వాళ్లు మీరు కూడా అట్లా మాట్లాడతారు. అమెరికాలో చూడండి. ఏ మొగుడు పెళ్లామైనా ఒక్కచోట ఉద్యోగం చేస్తున్నారేమో. ఇవాళ ఉన్న స్టేట్‌లో రేపుండరు. వాళ్లంతా వీకెండ్స్‌లోనే కలుసుకుంటూ ఉంటారు. మరి కెరియర్ కావాలంటే ఆమాత్రం ఇబ్బందులు తప్పవు''

ఓహో! ఇదంతా అమెరికా ప్రభావమా. అమాయకత్వమో, అయోమయమో అర్థం కావటల్లేదు. అక్కడికెళ్లిన ఇండియన్స్‌ను అనుకరణ.

''అవును రజని, ఈ మధ్య హైదరాబాద్ వెళ్లి ఎంతకాలమైంది. అహ ఎందుకడుగుతున్నానంటే, ఈమధ్య,

అక్కయ్య మా అన్నయ్య కూతురి పురిటికి సాయం కావాలంటే విశాఖపట్నం వెళుతున్నా నని, అక్కడ మూడు నెలలు ఉండాల్సి వస్తుం దని చెప్పింది. అయితే అర్జున్ అక్కడ ఒక్కడే ఉన్నాడేమో''

''అవునట అత్తయ్యగారు ఫోన్ చేసి చెప్పారు. ఈ నెలలో కాస్త ఆఫీసు పని ఎక్కువై వెళ్లలేక పోయాను. అర్జున్‌కి ఫోన్ చేసి కూడా వారం అవుతున్నది.''

''అయ్యో పాపం వాడికి వంట కూడా రాదు. ఏం అవస్థ పడుతు న్నాడో ఏమో. నువ్వు అక్కయ్య ఉండేటప్పటికి వాడికి వంట నేర్చుకోవలసిన అవసరం రాలేదు.''

''తప్పదు అత్తా, ఒక్క మూడు నెలలాగే. ఆ తరువాత అత్తయ్యగారు వస్తారు. ఈలోగా నేను కూడా వీలు చూసుకుని వెళ్లొస్తాను''

''సరే, పడుకోండి. బాగా రాత్రయ్యింది''

ఉండొచ్చు''

''.......''

''అయినా వాడి రుచుల గురించి నీకన్నా బాగా తెలిసిన వాళ్లెవరున్నారు. నీకు తెలిసినంత బాగా వాళ్ల అమ్మకు కూడా తెలియదేమో''

''.........''





''రజని, రేప్పొద్దున నీతో పాటు బయలుదేరుతాను. ఇంకో ఫ్రెండ్‌ను కలిసి అటు నుంచి అటే వెళ్లిపో తాను. నాకు ఇంకా నిద్ర రాలేదు. ఒక్కసారి అర్జున్‌తో మాట్లాడతాను. చాలా కాలమైంది మాట్లాడి'' ఫోన్ అందుకొని డయల్ చేశాను.

''హలో''

''.......''

''ఏయ్, ఎవరు దీపా అదేంటే నువ్వక్కడున్నావు''

''.......''

''అవునా పది రోజులయ్యిందా''

''.......''

''వ్వావ్ గ్రేట్. అంటే అక్కడే ఇంకో మూడు నెలలు ఉండబోతు న్నావన్నమాట. అబ్బ. నాకు చాలా సంతోషంగా ఉందే. అర్జున్ ఒక్కడే ఉన్నాడని విన్నప్పటి నుండి నాకు దిగులుగా ఉంది. ఇప్పుడింక ప్రశాంతంగా పెద్దగా ఫోన్లో నవ్వేశాను. ''జాగ్రత్త. చక్కగా స్లిమ్‌గా ఉన్నాడు. వాడిని అడ్డంగా పెంచేయకు.''

''.......''

''నిజమే నువ్వు చెప్పింది. వాడింక హాయిగా ఉండొచ్చు. ఉంటాను. వాడిని అడిగానని చెప్పు.'' ఫోన్ పెట్టేశాను.

అప్పటిదాకా మౌనం నా మాటలు వింటున్న రజని ''ఎవరత్తా మాట్లాడింది? అర్జున్ లేడా'' ఆరాటంగా అడిగింది.

''అర్జున్ పడుకున్నాట్ట. దీప అక్కడే ఉంది.''

''దీపా, దీపెవరు. ఎప్పుడూ ఆ పేరు విన లేదే.''


''దీప మాకు వరసకు మేనకోడలవుతుంది. వాళ్ల అమ్మవాళ్లు మా అక్కయ్య వాళ్లు పక్కపక్క ఇళ్లల్లో ఉండేవాళ్లు. అర్జున్, దీప పంచప్రాణాల లాగా ఉండేవారు. వాడు బడి నుంచి వచ్చేదాకా అది కాలుకాలిన పిల్లిలాగా తిరిగేది. కాలేజీకి వెళ్లిం తర్వాత కూడా అంతే. సెలవు వచ్చిందంటే

ఇద్దరూ మాకు దొరికే వారు కాదు. కలిసి ఏ సినిమాకో, పార్కుకో వెళ్లేవాళ్లు. అందరం కలిసి ఎక్కడికైనా వెళ్లినా ఒకరిని వదిలి ఒకరు ఉండే వారు కాదు. అందరం బిజీగా ఉండే వాడొక్కడే భోంచేస్తున్నప్పుడు దీప వస్తే, దగ్గర కూర్చుని కొసరికొసరి తిని పించేది. పాపం దాని పెళ్లప్పుడు వాడు గదిలోంచి బయటికే రాకుండా ఏడుస్తూ ఉండిపోయాడు.

ఇప్పుడు దీప అక్కడే ఉందంటే నాకెంత ఆనందంగా ఉందో. వాడి గురించి ఇంక దిగులు పడవలసిన అవసరం కూడా లేదు. ఇంక పడుకుందాం పద.''

లేస్తూ రజని వంక చూశాను. శూన్యంలోకి చూస్తూ ఏదో ఆలోచనలో పడింది.

గదిలోకి వెళ్లి పడుకున్నాను. నాకు నవ్వొచ్చింది. రజనికి నేను చెప్పిన వన్నీ అక్షరసత్యాలు. కానీ చెప్పని విషయం కూడా ఉంది. దీప నేను దాదాపు ఒకే వయసువాళ్లం. దీప అర్జున్ కన్నా పదిహేను సంవత్సరాలు పెద్దదని, వాడు ఆమెను అక్కా అంటాడని, వాళ్లిద్దరు నిజంగా అక్కా తమ్ముళ్లలాగా ఉంటారని నేను చెప్పలేదు.




పొద్దున్న బ్రేక్‌ఫాస్ట్ చేసుకొని నా లగేజీ తీసుకొని, ఇద్దరం కార్లో బయల్దేరాం.

నా ఫ్రెండ్ ఇంటి ముందు దించింది. దిగుతూ, ''రజనీ ఇంక అర్జున్ గురించి దిగులు పడక్కరలేదు. వీకెండ్ సంసారాలు, లివిన్ కంపానియన్స్'' అని వెనుతిరక్కుండా కారు డోర్ వేసి వెళ్లిపోయాను. కొంతసేపటి దాకా కారు కదలలేదని తెలుసు.

పదిహేను రోజుల తరువాత అర్జున్ కోసం ఫోన్ చేశాను. రజని ఎత్తింది. ''హేయ్ రజని అదేంటే, ఈ రోజు బుధవారం. ఏ సెలవా లేదు. పండగా లేదు. నువ్వు అక్కడ ఎట్లా'' అడిగాను.

''దీప లేదా?''


''మీరు మాట్లాడిన మర్రోజే ఆవిడ అర్జెంట్‌గా ఫోన్ వస్తే వెళ్లిపోయిందట. నాకు కూడా ప్రతివారం ప్రయాణం అంటే విసుగ్గా ఉంది. అందుకే అక్కడ రిజైన్ చేసి వచ్చేశాను. ఇక్కడ కూడా వేరే జాబ్ వచ్చేటట్టున్నది''

అమ్మయ్య మంత్రం ఫలించింది.

''నీ సలహాకు థాంక్యూ దీపా. కానీ లివిన్ కంపానియన్ అన్న పదం వాడినందుకు సారీ'' దీపకు ఫోన్ చేసి మరీ క్షమాపణ చెప్పుకున్నాను.

''ఫర్వాలేదు. వాడు సుఖంగా ఉండటమే మనకు కావల్సింది. ఇంకా మనం భారతదేశంలోనే ఉన్నాం. వీకెండ్ సంసారాలు ఆదరించినంతగా మన ఆడవాళ్లు లివిన్ కంపానియన్స్‌ను జీర్ణించుకోలేరు. అందుకే మన మంత్రం ఫలించింది'' అన్న దీప మాటలకు నాలో అప్పటి దాకా ఉన్న గిల్టీ ఫీలింగ్ పోయింది.

★



## మ్యూజిక్ అదరహో!

పూరి జగన్నాథ్ దర్శకత్వంలో రానా-ఇలియానా జంటగా నటిస్తున్న 'నేను నా రాక్షసి' సినిమాకి ఏకంగా ముగ్గురు సంగీత దర్శకులు సంగీతాన్ని సమకూరుస్తున్నారట. విశాల్-శేఖర్‌జంట ఒకరైతే విశ్వ అనే మరో సంగీత దర్శకుడు, పప్పీలహరి అనే ఇంకో యువసంగీత దర్శకుడు పాటలకు ట్యూన్లు కడుతున్నారట. ఈ పప్పీ లహరి ఎవరో కాదు, ఒకప్పుడు బాలీవుడ్‌ని ఉర్రూతలూగించిన బప్పీలహరి కొడుకేనట. ఇంత మంది పాటలకు సంగీతాన్ని సమకూరుస్తున్నారు కాబట్టి పాటల్ని మంచి హిట్ రేంజ్‌లో జనాలు ఎక్స్‌పెక్ట్ చేయడం సహజమే కదా!